TGTEL/25/A1737 | NETI SAKSHI

# పీఎం కిసాన్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలని

**-వ్యవసాయ శాఖ అధికారి రూషేంద్రమణి**



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం మండల వ్యవసాయ శాఖ అధికారి రుషేంద్రమణి, రైతులకు పీఎం కిసాన్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలని, వాటి వలన కలిగే లాభాలపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, సేంద్రియ వ్యవసాయంపై రైతులు మొగ్గు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పార్వతి, ప్రియాంక, నర్సాపురం సర్పంచ్ హట్య, రైతులు ఇస్లావ శివ, సిమ్మి, మౌనిక, లావురి సైదా, లేవురి జానకి రాములు, వినోద్ తదితరులు ఉన్నారు.

# రైతు భరోసాను వెంటనే అందించాలి

**బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు కరుణాకర్ రెడ్డి**



**నేటిసాక్షి , జగదేవపూర్:** రైతులు యాసంగి పంటలను వేసి నెలలు గడుస్తున్న నేటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా అందించకపోవడం దారుణమని బిఆర్ఎస్ రాష్ట్ర యువ నేత కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రమైన జగదేవపూర్‌లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతులకు అందించాల్సిన రైతు భరోసా సకాలంలో అందించడం లేదని మండిపడ్డారు. ప్రస్తుతం యాసంగి పంటలు సాగు చేసినప్పటికీ రైతులకు రైతు భరోసా వేయడం లేదని విమర్శించారు. రైతుల సమస్యలను పట్టించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు. రైతు భరోసా అందలేక యూరియా కొరతతో రైతులు పలు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే రైతు భరోసాను అందించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో కాళేశ్వరం కాలువల్లోకి చెరువుకుంటల్లోకి సాగునీరును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని ప్రాంతాల్లో సాగునీరు లేక పంటలు ఎండిపోయే దశకు చేరుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సమస్యలను పట్టించుకోకపోతే రైతులే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని చెప్పారు.

# కుక్కింద గ్రామంలో ఘనంగా మైసమ్మ జాతర.



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా ధరూర్ మండల పరిధిలో నీ కుక్కింద గ్రామం లో ఘనంగా మైసమ్మ పండుగ నిర్వహించారు. గ్రామస్తులు బోనాలు డప్పు వైద్యాలతో పోతురాజు విన్యాసాలతో చాలా ఘనంగా నిర్వహించారు. మైసమ్మతల్లి ఆశీస్సులు ప్రజల అందరి పై ఉండాలనీ కోరుకోవడం జరిగింది. ఈ యొక్క మైసమ్మ తల్లి పండుగను గ్రామస్తులు బంధుమిత్రులు పెద్ద సంఖ్యల పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు నాయకులు గ్రామస్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమల్లో ఉంటుంది




**నేటి సాక్షి ,మంచిర్యాల జిల్లా:** చెన్నూర్ లో రేపటి నుండి జరుగబోయే ఇంటర్మీడియట్ పరీక్షల కేంద్రల వద్ద 163 దీచీూా (144 సెక్షన్ ) అమలులో ఉంటుందని గుంపులు గుంపులు గా పరీక్ష కేంద్రాల దగ్గర లో ఉండరాదని అలాగే కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు, పరీక్ష కేంద్రం నుండి 200 మీటర్ల దూరంలో గల జిరాక్స్ షాప్స్ ఎగ్జామ్ పూర్తి అయ్యేవరకు తెరవరాదని, మొబైల్ ఫోన్స్ కానీ, ఎలక్ట్రానిక్ పరికరాలు గాని ఎగ్జామ్ సెంటర్ లోకి అనుమతించబడవని ఎగ్జామ్స్ రాసే ఇంటర్మీడియట్ విద్యార్థులు 30 నిముషాల ముందుగానే సెంటర్ కు చేరుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ పెట్రోలింగ్ కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇట్టి నిబంధనలను ఎవరైనా ఉల్లంగించిన యెడల వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు,

# గ్రామాల్లో ఉపాధి పనులు కల్పించిన తర్వాతే మిగతా పనులు చేపట్టాలి

## సీపీఐ కార్యవర్గ సభ్యులు ఎం. రమేష్ బాబు



**నేటి సాక్షి జూపాడుబంగ్లా :** జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించకుండా ఇతర పనులకు ప్రాధాన్యమిస్తూ ఉపాధి కూలీల వలసలకు అధికారులు కారణమవుతున్నారని ముందుగా ఉపాధి కూలీలకు పనులు కల్పించిన తర్వాతే మిగతా పనులు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రమేష్ బాబు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఉపాధి హామీ కార్యాలయం దగ్గర సీపీఐ అధ్యర్యంలో ధర్నా నిర్వహించి ఏపీవో రేష్మ గారికి వినతి పత్రం అందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఉపాధి లేక పూట గడవక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పనులు కల్పించాల్సిన అధికారులు మాత్రం ప్రభుత్వ నిబంధనలు అనుకూలించడం లేదణే సాకుతో ఎక్కడా కూడా ఉపాధి కల్పించడం లేదని జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలంలో కనీసం 20 శాతం కూడా ఉపాధి పనులు కల్పించ లేదంటే కూలీల పట్ల అధికారులకు ఏమాత్రం ప్రేమ ఉందో అర్థం అవుతుంది అన్నారు. ఉపాధి కూలీలకు ఖర్చు చేయాల్సిన నిధులను ఇతర మెటీరియల్ పనులకు ఉపయోగిస్తున్నారని దీనివల్ల కూలీలకు ఉపాధి కరువు అవుతుందన్నారు. ఉపాధి కూలీల తర్వాతే ఏదైనా పనులు చేపట్టాలని లేనిపక్షంలో ఉపాధి కూలీలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు మక్బూల్ బాషా, తిరుపతయ్య,పుల్లయ్య, నాగన్న, రాజు తదితరులు పాల్గొన్నారు..

# సుస్థిర గ్రామాభివృద్ధికి సర్పంచులకు శిక్షణ




**నేటి సాక్షి ఎండపల్లి:** పంచాయితీల్లో నూతన పాలకవర్గాలు కొలువుదీరడంతో సర్పంచులకు గ్రామ అభివృద్ధి కోసం పలు అంశాలపై శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంట్లో భాగంగా గత జనవరి 19వ తేదీ నుండి శిక్షణ ఇచ్చేలా షెడ్యూల్ రూపొందించి ఇందుకు అనుగుణంగా మాస్టర్ ట్రైనర్లచే జిల్లాలో మూడు విడతల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ ప్రకారం మొదటి, రెండవ విడతలు పూర్తి కాగా మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ నేపథ్యంలో వాయిదా వేసిన మూడో విడత ఐదు రోజులు శిక్షణ కార్యక్రమం మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని న్యాక్ సెంటర్లో ప్రారంభించారు. ఈ బ్యాచ్ లో ఎండపల్లి మండలానికి చెందిన 15 గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు. వీరికి గ్రామ పాలనలో వ్యవస్థలు, పంచాయతీరాజ్ చట్టం ప్రకారం అధికారాలు, సర్పంచుల బాధ్యత, ప్రాథమిక లక్ష్యాలు, నిధుల వినియోగం, గ్రామ సభల నిర్వహణ, అభివృద్ధి పనుల పర్యవేక్షణ, పారిశుద్ధ్యం, ప్రజారోగ్యం, వన మహోత్సవం, ఆర్థిక ప్రణాళిక, సామాజిక ఆడిట్ ప్రక్రియ, ఆన్లైన్, డిజిటల్ రికార్డుల నిర్వహణ, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజలతో సమన్వయం వంటి పలు అంశాలపై శిక్షణ కొనసాగనుంది. తద్వారా సర్పంచులు అన్ని అంశాలపై అవగాహనతో పట్టు సాధించేలా ఈ శిక్షణ తోడ్పడనుంది. ప్రజలు నమ్మకంతో తమపై పెట్టిన బాధ్యతను సక్రమంగా వినియోగించుకుని, గ్రామ అభివృద్ధికి కృషి చేయడమే లక్ష్యంగా శిక్షణ కార్యక్రమానికి హాజరైనట్లు సర్పంచులు పేర్కొన్నారు.

# ఘనంగా మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి తొగుట.. (వడ్డే నరసింహులు):** తొగుట మండలంలోని RR గెస్ట్ హౌస్ లో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా శాలువతో సన్మానం చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో దుబ్బాక నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి ~వీజ మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), సర్పంచ్లు ఫోరం అధ్యక్షులు పిట్ల సత్తయ్య, సర్పంచ్లు చిక్కుడు మస్టి కళావతి స్వామి, ఫిషర్మెన్ రేపాక తిరుపతి,ఆత్మ కమిటీ డైరెక్టర్లు సంతోష్,ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చందా సత్తయ్య,సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి,నిరంజన్ రెడ్డి,భూపాల్ రెడ్డి,పంది రాజు,బండారు రమేష్ గౌడ్,భరత్ తేజ,తదితరులు పాల్గొన్నారు.....

# గంజాయి సరఫరాపై ఉక్కుపాదం.. ఏసీపీ నరసింహులు





- శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు - అసాంఘిక శక్తులకు పోలీసుల గట్టి హెచ్చరిక

**నేటి సాక్షి గజ్వేల్:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల కేంద్రంలో ఉద్రిక్త పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యల భాగంగా రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు స్థానిక పోలీసులతో కలిసి ఘనంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. గజ్వేల్ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా బలగాలు కవాతు నిర్వహించగా, ప్రజల్లో భద్రతాభావం పెంపొందింది. ఈ సందర్భంగా ఏసీపీ నరసింహులు మాట్లాడుతూ, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరైనా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అసాంఘిక శక్తుల కదలికలపై పోలీసులు నిశితంగా నిఘా ఉంచినట్లు తెలిపారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారికి ఎలాంటి ఉపేక్ష ఉండదని గట్టిగా హెచ్చరించారు. గ్రామాలలో , కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించామని, అక్రమ రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధిపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, ఎస్ఐ ప్రేమ్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూనే చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరిస్తామని వెల్లడించారు.

# ఆకాల వర్షంతో నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలీ



**నేటి సాక్షి తొగుట.. (వడ్డే.నరసింహులు):** గుడికందుల తాజా మాజీ ఉపసర్పంచ్ మలువుగారి శ్రీకాంత్ రెడ్డి అన్నరు రైతులకు ఇచ్చే రైతు భరోసా నిధులను వెంటానే విదుదల చేయాలనీ అయన పేర్కొన్నారు. తొగుట మండలంలో గత సాయంత్రం కురిసిన ఆకాల వర్షానికి మొక్కజొన్న ,బీర్నీస్, టొమాటా,పొద్దుతిరుగుడు వంటి అనేక పంటలు దెబ్బతినాయని ఆయన వాపోయారు. చేతికొచ్చిన పంట పూర్తిగా పాడైపోయింది రైతులకు చాల నష్టం ఏర్పాడింది అని ఆయన ఆవేధన వ్యక్తశీ చెసారు వడగండ్ల వర్షంతో మామిడి పంట కూడా నష్టం ఏర్పాడింది అని అన్నారు చేతికి అంధినా పంట వర్షంతో నేల మట్టం అయిందన్నారు. కనీసం పెట్టుబడి కూడా వచ్చే అవకాశం లేధని రైతులు ఆందోళనలో ఉన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నష్టాన్ని అంచన వేసి రైతులను ఆదుకోవాలనీ డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి రైతులు పైర బీరయ్య,తుంకుంట్ల కర్ణాకర్ రెడ్డి, గోరిట వెంకట్ రెడ్డి,అద్దం స్వామి, వసూరి పర్శరాములు మల్లుగారి నాగరాజు, మల్లుగారి కర్ణాకర్, వెంకట్రెడ్డిగారి మహేందర్ రెడ్డి, చింతా మోహన్రెడ్డి, ఉప్పరిస్వామి, సురేందర్ రెడ్డి తధితరులు పాల్గొన్నారు.

# బుల్కాపూర్ 5 వార్డ్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

**కౌన్సిలర్ బానూరి కృష్ణ...**



**నేటి సాక్షి శంకర్ పల్లి,(సుధాకర్ గౌడ్):** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 5 వ వార్డ్ కౌన్సిలర్ బానూరి కృష్ణ మాట్లాడుతు న వార్డ్ ప్రజలు నాపై నమ్మకంతో భారీ మెజారిటీ తో గెలిపించి మరింత బాధ్యత పెంచారాని తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వారు నాపై ఉంచిన నమ్మకన్ని వంద శాతం నిలబెట్టడానికి కృషి చేస్తానని అన్నారు. అలాగే మా బుల్కాపూర్ కు చెందిన బీజేపీ నాయకులు కార్యకర్తలు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి ఆధ్వర్యంలో చేరడం జరిగిందని అన్నారు, నేను ఎల్లపుడు ప్రజలకు అందుబాటులో ఉండి బుల్కాపూర్ వార్డ్ లో మౌలిక సదుపాయల కల్పనకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శ వార్డ్ గా తీర్చి దిద్దడానికి తన శక్తి వంచన లేకుండా పాటుపడుతనని అన్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI
కరీంనగర్ | బుధవారం 25 ఫిబ్రవరి 2026

# పసిబిడ్డను హత్య చేసిన అగ్రకుల దురహంకారులపై కఠిన చర్యలు తీసుకోండి..!



- సీఎం వెంటనే స్పందించాలి - 24 గంటల్లో రిమాండ్ చేయాలి..!
- నాగర్‌కర్నూల్ జిల్లాలో రెండు నెలల పసిబిడ్డపై క్రూర దాడి - మానవత్వం మంటగలిసిన ఘటన
- ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేసి హత్యా నేరంగా మార్చాలని డిమాండ్
- 8 మంది నిందితుల్లో నలుగురే అరెస్ట్ - మిగతావారిని కాపాడుతున్నారా..?
- బాధితులపైనే కేసులు నమోదు - పోలీసుల తీరుపై ఆగ్రహం

**నేటి సాక్షి మహబూబాబాద్:** మహబూబాబా ద్ జిల్లాలో నర్సింహులపేట మండలం కేంద్రంలో సమావేశంలో చెప్పడం జరిగింది నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో దారుణరౌ సమాజం తలదించుకునే ఘటన! నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసిబిడ్డను అత్యంత అమానవీయంగా కాలితో తన్ని హత్య చేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహ జ్వాలలు రేపుతోంది. అగ్రకుల దురహంకారంతో గ్రామంలో పెత్తనం చెలాయిస్తున్న శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కన్నిరెడ్డి తుకారం రెడ్డి తదితరులపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంతో పాటు హత్యా నేరం కింద కేసు నమోదు చేసి 8 మందిని 24 గంటల్లో రిమాండ్ చేయాలని కేవిపిఎస్ నర్సింహులపేట మండల కమిటీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన చేపట్టారు.

### దేవుడి దగ్గరికి వెళ్లడమే నేరమా?

దేవాలయ ఉత్సవాల సందర్భంగా "దేవుడి దగ్గరకు వెళ్లాలంటే 100 ఫీజు ఎందుకు?" అని ప్రశ్నించిన రజక యువకుడు గణేష్‌పై అగ్రకుల పెత్తందారులు దాడికి దిగినట్టు ఆరోపణలు ఉన్నాయి. "డబ్బులు చెల్లిస్తాం, రశీదు ఇవ్వండి" అని అడిగినందుకే సుమారు మూడున్నర గంటల పాటు అతన్ని చితకబాదినట్టు బాధితులు చెబుతున్నారు. భర్తను కొట్టవద్దని గణేష్ భార్య మౌనిక, అక్క కీర్తి ఎంత వేడుకున్నా, కాళ్లు మొక్కినా కనికరం చూపలేదని తెలిపారు. "రెండు నెలల పసిబిడ్డ ఉంది, చంపకండి" అని వేడుకున్నా వినకుండా పసిబిడ్డపై కూడా కాలితో తన్నడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్టు ఆరోపిస్తున్నారు.

### హత్య జరిగిందా లేక అటెంప్ట్ మర్డరా?

ఈ నెల 18న జరిగిన ఘటనలో స్పష్టంగా పసిబిడ్డ మృతి చెందినప్పటికీ, పోలీసులు హత్యా కేసు నమోదు చేయకుండా అటెంప్ట్ మర్డర్‌గా నమోదు చేయడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. 8 మందిపై ఫిర్యాదు చేయగా నలుగురిని మాత్రమే అరెస్టు చేయడం, మిగతా వారిని కాపాడే ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. డీఎస్పీ శ్రీనివాస్ ముందుగా నిందితులపై కేసు నమోదు చేయాల్సి ఉండగా, బాధితులపైనే కేసులు పెట్టడం సిగ్గుచేటు అని నాయకులు మండిపడ్డారు. చట్టం ముందు అందరూ సమానులే అని చెప్పే పోలీసులు, హంతకులకు న్యాయం - బాధితులకు అన్యాయం చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### సీఎం ఎందుకు మౌనం?

ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ఇలాంటి దారుణం జరిగితే ఎందుకు మౌనం పాటిస్తున్నారని ఆందోళనకారులు ప్రశ్నించారు. వెంటనే సీఎం స్పందించి, హత్యా నేరం కింద 103 సెక్షన్ నమోదు చేసి నిందితులందరిని తక్షణమే రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో గునిగంటి మోహన్, బానోత్ సర్వన్, నకిరకంటి స్వామి, వెంకన్న, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు. పసిబిడ్డపై దాడి చేసిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలనే డిమాండ్‌తో జిల్లా వ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమవుతోంది.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు

## మెట్‌పల్లి అభివృద్ధి అంశాలపై చర్చ

**నేటి సాక్షి - మెట్ పల్లి (రాధారపు నర్సయ్య):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ సాధారణ ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా వారు సీఎంను కలిసి ఆశీర్వాదాలు పొందారు.

### గెలుపుపై అభినందనలు

మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్‌గా మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్‌గా ఓంకారి నవీన్ కుమార్ ఎన్నికైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావుతో కలిసి సీఎంను కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నూతన ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు.



### అభివృద్ధి ప్రణాళికలపై చర్చ

మెట్‌పల్లి మున్సిపల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళికలు, మౌలిక వసతుల అభివృద్ధి, శుద్ధి నీటి సరఫరా, రహదారుల విస్తరణ, పారిశుద్ధ్య వ్యవస్థ బలోపేతం వంటి అంశాలపై సీఎంతో చర్చించినట్లు వారు తెలిపారు. పట్టణాన్ని ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని కోరారు.

### ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

మెట్‌పల్లిని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపల్‌గా నిలబెట్టేందుకు కృషి చేస్తామని చైర్మన్, వైస్ చైర్మన్లు స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



- మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి
- మెట్ పల్లిలో యువతకు ఉద్యోగ నియామక పత్రాల అందజేత

**నేటి సాక్షి - మెట్‌పల్లి,(రాధారపు నర్సయ్య ):** ఐక్యూ మైండ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉద్యోగ ఉపాధి అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ కుమార్ అన్నారు. మెట్‌పల్లి ఐక్యూ మైండ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 22న మెట్ పల్లిలో చేపట్టిన ఓపెన్ ఉద్యోగ మేళకు హాజరై ప్రతిభ కనబరిచి ఉద్యోగాలు సాధించిన పలువురు యువతకు మంగళవారం నియామక పత్రాల అందజేత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా యువతకు నియామక పత్రాలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రస్తుత ఆధునిక యుగంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించడానికి మెట్ పల్లి ఐక్యూ మైండ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు ఎండీ యాసీన్, ఎండీ బిస్మిల్లా ముందుకు రావడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో మరింత మంది యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించాలని సూచించారు. కాగా ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ గా మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ గా ఓంకారి నవీన్ కుమార్ లు విజయం సాధించగా మెట్ పల్లి ఐక్యూ మైండ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు ఎండీ యాసీన్, ఎండీ బిస్మిల్లా ఘనంగా సన్మానించారు. శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనకు కృషి చేస్తున్న సందర్భంగా యాసిన్, బిస్మిల్లాలను మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ఐక్యూ మైండ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు ఎండీ యాసీన్, ఎండీ బిస్మిల్లా, అధ్యాపకులు పులిమామిడి ప్రవీణ్ కుమార్ (ఎంఏ ఇంగ్లీష్), నాయకులు మైలారపు రాంబాబు, కోట కిరణ్ కుమార్ (ప్రముఖ సామాజిక సేవకులు), సిబ్బంది డీ. మనోహర్, బీ. రాజేందర్, బీ. అఖిల, ఎం వేణు, బీ. మాధవి, పలువురు యువత పాల్గొన్నారు.

# ఇన్ఫోసెమ్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం



**నేటిసాక్షి చందుర్తి (సతీష్):** చందుర్తి మండలంలోని లింగంపేట గ్రామంలో ఇంటిగ్రేటెడ్ నెట్‌వర్క్ ఫర్ కమ్యూనిటీ ఎంపవర్‌మెంట్ (ఇన్ఫోసెమ్) సంస్థ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఇన్ఫోసెమ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మహేష్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ ఆరోగ్య శిబిరంలో గ్రామానికి చెందిన 38 మందికి హెచ్ఐవీ రక్త పరీక్షలతో పాటు షుగర్, రక్తహీనత (హిమోగ్లోబిన్), రక్తపోటు వంటి ముఖ్యమైన వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. పరీక్షల అనంతరం ఆరోగ్య పరిరక్షణపై, వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. ఇన్ఫోసెమ్ సంస్థ భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరిన్ని గ్రామాల్లో నిర్వహిస్తూ, ప్రజల ఆరోగ్య అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫోసెమ్ సంస్థకు చెందిన జి.ఎన్.ఎం కల్పన, పల్లెధవఖాన డాక్టర్ రేణుక, ఓఆర్‌డబ్ల్యూ లక్ష్మణ్, ఆశ కార్యకర్తలు మంజుల,సురేఖ తో పాటు గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వంటశాలను మంజూరు చేయండి

### తడకలలో భోజనాల తయారు.... స్పందించని అధికారులు....

### నారాయణపేట సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. వెంకటేష్.....



**నేటి సాక్షి, నారాయణపేట(ఇమామ్ సాబ్ ):** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో గల ప్రభుత్వ మోడల్స్ గురుకుల పాఠశాలలో వంటశాల గది లేకపోవడం వల్ల వంట కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని నారాయణపేట జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు పి. వెంకటేష్ అన్నారు. మంగళవారం ధన్వాడలో స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధన్వాడ మండల కేంద్రంలో గల ప్రభుత్వ మోడల్స్ స్కూల్‌కు ప్రత్యేక వంటశాల గదిని ఏర్పాటు చేయలేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. నారాయణపేట జిల్లా స్థాయి అధికారులు స్పందించి ప్రభుత్వ మోడల్ స్కూల్ గురుకుల పాఠశాలకు ప్రత్యేక వంటశాలను ఏర్పాటు చేయాలన్నారు. లేనియెడల సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

# మద్యం దుకాణం తొలగించాలి.




**నేటి సాక్షి నారాయణపేట, (ఇమామ్ సాబ్ ):** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని ఆత్మకూరు వెళ్లే రహదారిలో గల పెట్రోల్ బంకు ముందు కొనసాగుతున్న మద్యం దుకాణం అడ్డను మార్చాలని మరికల్ మండల ప్రజలు పేట జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులను కోరుతున్నట్లు వివిధ గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆత్మకూరు వెళ్లే రహదారిలో గల పెట్రోల్ బంక్ ముందు ఏర్పాటుచేసిన మద్యం దుకాణం అడ్డను మరోచోటకు మార్చాలని మద్యం ప్రియులు కోరుతున్నట్లు వివిధ గ్రామాల ప్రజల ద్వారా తెలిసింది. మద్యం దుకాణం ముందు పెట్రోల్ బంక్ ఉండడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయని చర్చించుకుంటున్నారు. ముందు జాగ్రత్త చర్యగా పెట్రోల్ బంకు ముందు ఉన్న మద్యం దుకాణం అడ్డను మార్చేందుకు చర్యలను నారాయణపేట జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు తీసుకోవాలని మద్యం ప్రియులు ముందస్తుగా చర్చించుకుంటున్నారు. అధికారులు తెలిసి కూడా పెట్రోల్ బంక్ ముందు మద్యం దుకాణం ఏర్పాటు ఎలా చేస్తారని,... పెట్రోల్ బంక్ ముందు మద్యం దుకాణంకు ఎలా అనుమతులను అధికారులు ఇస్తారని మండల ప్రజలు, మద్యం ప్రియులు చర్చించుకుంటున్నారు.

# నూతన సీఐ, ఎస్సైలకు సన్మానం



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** నూతనంగా బాధ్యతలు చేపట్టిన పుంగనూరు రూరల్ సీఐ సాయి ప్రసాద్ .అదేవిధంగా ఎస్సై చిన్నారెడ్డి .పౌలం ఎమ్మార్పీఎస్ ఎండిపిఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు, స్థానిక పోలీస్ స్టేషన్లో వారిని దుష్యాల వాలతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్చాల అందించారు ఈ కార్యక్రమంలో ఎం డిపిఎస్ పుంగనూరు నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటరమణ ఉపాధ్యక్షుడు బాజీగం హరిబాబు చౌడేపల్లి మండల అధ్యక్షుడు ఆయన జఫ్ఫా ఉపాధ్యక్షుడు హరిబాబు. సలహాదారులు లోకేష్. గంగులప్ప ఎమ్మార్పీఎస్ నాయకులు గోవింద సుబ్రమణ్యం. శ్రీనివాసులు ధనుంజయ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు

